

మెదడుకు మేత.. మీకోసం?

# కరెంట్ మీటర్

**1** గతేడాది (2023-24) ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నం.1గా నిలిచిన రాష్ట్రం ఏది?

**2** కేశోరాం సిమెంటు కర్మాగారాన్ని నిర్మించి, 40 ఏండ్లపాటు అన్నీ తానై నడిపించిన సంస్థ మాజీ ప్రెసిడెంట్ ఇటీవల మృతిచెందారు. ఆయన పేరేంటి?

**3** సూదితో పనిలేకుండా శరీరంలో గ్లూకోజ్ స్థాయులను తెలుసుకునేలా.. ఇటీవల శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన వినూత్న పరికరం ఏది?

**4** 2026లో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడలకు ఏ నగరం ఆతిథ్యం ఇవ్వనున్నది?

**5** లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించిన న్యూజిలాండ్ క్రికెటర్ ఎవరు?

**6** ఆరోగ్యకరమైన కణాలకు నష్టం కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలపైనే దాడిచేసే ఔషధాన్ని ఇటీవల న్యూయార్క్ యూనివర్సిటీ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సదరు ఔషధం ఏ రకమైన మ్యూటెంట్ క్యాన్సర్ ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుంటుంది?

**7** దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా.. తన వీలునామాలో తన పెంపుడు కుక్క ప్రస్తావన కూడా తీసుకొచ్చినట్లు కొన్ని ఆంగ్ల పత్రి కలు కథనాలు ప్రచురించాయి. దాని జీవితకాల సంరక్షణ ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని ఆయన కేటాయించినట్లు సమాచారం. ఇంతకూ ఆ శునకం పేరేంటి?



**8** అంతరిక్షంలోకి ఏవైనా పదార్థాలను వెదజల్లి సూర్యకిరణాలను అడ్డుకో వడం ద్వారా భూమిపై ఉష్ణోగ్రతలు తగ్గించే ప్రక్రియ ఇటీవల వార్తల్లో నిలి చింది. ఆ ప్రక్రియ పేరేంటి?

**9** ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్‌కు ‘దానా’గా నామకరణం చేశారు. ఈ పేరును ప్రతిపాదించిన దేశం ఏది?

**10** కంటెంట్ క్రియేటర్ల ఆదాయం పెంచేదిశగా.. ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తీసుకొచ్చిన సరికొత్త సదుపాయం ఏమిటి?




## జవాబులు

1. తెలంగాణ (168 లక్షల టన్నులు)
2. కేసీ జైన్ (85)
3. ఈసీజీ డివైజ్
4. స్కాట్లాండ్‌లోని గ్లాస్గో
5. చాడ్ బోవ్స్ (103 బంతుల్లో..)
6. హర్ 2 (మానవ బాహ్యచర్మ పెరుగుదల కారక గ్రాహకం-2)
7. టిటో
8. సోలార్ రేడియేషన్ మేనేజ్‌మెంట్ (ఎస్ఆర్ఎం)
9. ఖతార్
10. షాపింగ్ ప్రోగ్రామ్